0877-2237823,9295605849

Murliraos
EDUCATIONAL INSTITUTIONS

2-16, Telephone Colony, Srinivasapuram (Oteru Road), Tiruchanoor Road,

# లక్ష్యం... ఎంబీబీఎస్ !

**ప్రతిష్ఠాత్మక వైద్యవిద్యాసంస్థల్లో ఎంబిబిఎస్ చదవాలంటే జాతీయస్థాయి ప్రవేశపరీక్షలు రాయల్సిందే! అయితే వీటిలో మన రాష్ట్ర విద్యార్థులకు తగినన్ని సీట్లు రావటంలేదు. వీరు సరైన ముద్రవేయలేకపోవటానికి కారణాలేమిటి? ఏయే జాగ్రత్తలు తీసుకుంటే గరిష్ఠంగా సీట్లు సంపాదించటం సాధ్యమవుతుంది?**

బైపీసీ విద్యార్థులు కేవలం ఎంబీబీఎస్ చేసినంతమాత్రాన పెద్దగా ఉపయోగం ఉండదు. పేరున్న సంస్థల్లో చదివివుంటే వారు పీజీచేయటానికి మంచి పునాది ఏర్పడుతుంది. విద్యార్థుల్లోని పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీస్తాయి.

మెడికల్ విభాగంలోని జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో సీట్ల సంఖ్య చాలా తక్కువ. దీంతో వాటిపై మన విద్యార్థులు తగినంత శ్రద్ధ పెట్టటంలేదు. ఎంసెట్ రాసే విద్యార్థులకు అలవాటులేని ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టులు ఈ పరీక్షల్లో ఉన్నాయి. బయాలజీలో సీబీఎస్ఈ 11,12 తగరతుల పిలబస్‌కూ, మన ఇంటర్మీడియట్ సిలబస్‌కూ వ్యత్యాసం ఉంది. ఇలాంటి కారణాలతో మన బైపీసీ విద్యార్థులు జాతీయస్థాయి ప్రవేశపరీక్షల్లో అంతగా రాణించలేకపోతున్నారు.

## జాతీయస్థాయి పోటీ పరీక్షలు రాసే విద్యార్థులు ముఖ్యంగా తెలుసుకోవలసినవి...

- సంబంధిత కళాశాలలో ఎన్ని సీట్లున్నాయి?
- పరీక్షా విధానంలో మన విధానంతో పోలిస్తే తేడా?
- ఏ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి?
- సిలబస్‌లో తేడా ఏమిటి?

వీటిని క్షుణ్ణంగా తెలుసుకుని, దానికనుగుణంగా కృషి చేస్తే తప్పకుండా సీటు సాధించవచ్చు ఈ పరీక్షలూ, వాటి విధానాలు పరిశీలించాక అన్ని పరీక్షలూ రాయడమా, కొన్ని ఎంచుకున్న పరీక్షలనే రాయటమా అనేది విద్యార్థులు నిర్ణయించుకోవాలి.

ఈ పోటీ పరీక్షల్లో విద్యార్లుఉ రాయటానికి ఎక్కువగా ఇష్టపడేవి– AIIMS, AFMC, JIPMER, BHU, MGIMS, CMC, MAHE, SRMC, EAMCET, COMEDK. ముఖ్యంగా మొదటి మూడు సంస్థల్లో దేనిలోనైనా సీటు సాధించటమంటే.. ఎంపీసీ వారు ఐఐటీ సీటు సాధించి దానికంటే అధిక ప్రతిభ చూపినట్లు!

**AIIMS :**

ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్... దేశంలోనే ప్రతిష్ఠాత్మక కళాశాల. ఇది ప్రస్తుతం ఢిల్లీలో ఉంది. చండీగఢ్‌లో కూడా ప్రారంభించవచ్చు మొత్తం 50 సీట్లలో ఎస్సీ-7, ఎస్టీ-4, విదేశీయులకు-5 పోగా మిగిలినవి 34 మాత్రమే. ఈ పరీక్ష కష్టమైంది కాదు కానీ పోటీ చాలా ఎక్కువ. ఐఐటీ-జేఈఈలో ప్రతి సీటుకూ 60 మంది పోటీ పడితే ఎయిమ్స్‌లోని సీటుకు 500కు పైగా విద్యార్థులు పోటీపడతారు.

ఈ పరీక్షరాసే విద్యార్థులు ముఖ్యంగా జాగ్రత్తపడాల్సింది రుణాత్మక మార్కులూ, జీకే గురించి. ఎక్కువగా తప్పులు చేసే ప్రశ్నలు Assertion type ప్రశ్నలు. వీటిని బాగా సాధనచేయాలి. 200 ప్రశ్నలకు 210 నిమిషాల వ్యవధి ఉంది కాబట్టి ఒత్తిడి ఉండదు. కాబట్టి 80 శాతంపైన సాధించగలిగితే కచ్చితంగా సీటు సాధించవచ్చు.

**AFMC:**

పుణెలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరినవారు మిలిటరీలో కచ్చితంగా 3 సంవత్సరాలు సేవ చేయాలనే నిబంధన ఉంది. ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి పీజీ కచ్చితంగా చేయవచ్చు. 130 సీట్లలో 105 బాలురకూ, 25 బాలికలకూ కేటాయిస్తారు.

2 గంటల్లో 200 ప్రశ్నలకు జవాబులు గుర్తించాల్సివుంటుంది. ఇంగ్లిష్ విభాగాన్ని బాగా సాధన చేయాలి. ఎంసెట్ కంటే వారం ముందు మాత్రమే జరిగే పరీక్ష కాబట్టి చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఉమ్మడిగా ఎలా సిద్ధం కావాలి?

**జా**తీయస్థాయి ప్రవేశ పరీక్షలన్నిటినీ గమనిస్తే... ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీలు దాదాపు సమానం. విద్యార్థి తుది ర్యాంకును నిర్దేశించేవి ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, రీజనింగ్ లాంటివి. కాబట్టి ఈ పరీక్షలు రాయదల్చినవారు ఆ విభాగాలపై విధిగా పట్టు సాధించాలి.

రుణాత్మక (నెగిటివ్) మార్కులున్న పరీక్షల్లో- సంశయంగా ఉన్న ప్రశ్నలకు- తోచిన జవాబులు గుర్తించకూడదు.

ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో మన ఇంటర్ ద్వితీయ సంవత్సర సిలబస్ ప్రశ్నలనే ఇస్తున్నారు. అందుకని వాటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

బయాలజీలో మన రాష్ట్ర సిలబస్‌కూ, సీబీఎస్ఈ సిలబస్‌కూ కొంత వ్యత్యాసం ఉంది. ఆ తేడా ఉన్న అంశాలపై అవగాహన పెంచుకున్నాకే, వాటిపై ప్రశ్నలను అభ్యాసం చేయాలి.

సీట్ల సంఖ్య చాలా తక్కువ కాబట్టి ఎంసెట్‌లోపు జరిగే పరీక్షలను రాయకుండా, ఎంసెట్ తర్వాత నిర్వహించే పరీక్షలపైనే అధిక శ్రద్ధ పెట్టాలి. ఇలా చేస్తే ఎంసెట్‌లో నష్టపోయే ప్రమాదం ఉండదు.

ఇప్పుడు రకరకాల పుస్తకాలను చదవడానికి సమయం సరిపోదు. కాబట్టి కేవలం ఎన్సీఈఆర్టీ 11, 12 తరగతుల పుస్తకాలను కచ్చితంగా చదవాలి.

ఈ పరీక్షల్లో కాల వ్యవధి తక్కువ, ప్రశ్నల సంఖ్య ఎక్కువ ఉంటోంది కాబట్టి వీలైనన్ని ఎక్కువ నమూనా పరీక్షలను అభ్యాసం చేయాలి.

ఇంగ్లిష్‌లో కనీసం Antonyms, Synonyms వరకూ పూర్తిగా నేర్చుకోవాలి.

Assertion, Reason type ప్రశ్నలను అన్ని సబ్జెక్టుల్లో కొంత ఎక్కువగా సాధన చేయాలి.

**JIPMER :**

పాండిచ్చేరిలోని జవహర్లాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పీజీ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్.. ఎయిమ్స్ తర్వాత విద్యార్థులు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే పరీక్ష. మొత్తం సీట్లు 100 అయినప్పటికీ కేంద్రపాలిత, కేంద్రప్రభుత్వ రిజర్వేషన్లు పోను ఇతర రాష్ట్రాలకు వచ్చేవి 17 సీట్లే.

దీనికీ ఎంసెట్‌కూ నెల వ్యవధి ఉంది కాబట్టి ఆ సమయంలో అదనపు సిలబస్‌కు తయారుకావొచ్చు. AFMC, JIPMER లలో విద్యార్థులపై కాలఒత్తిడి ఉంటుంది. అయితే జిప్‌మర్‌లో రుణాత్మక మార్కులు లేవు కాబట్టి కొంత ఛాన్సు తీసుకోవచ్చు. ఇక్కడ కూడా ర్యాంకును నిర్దేశించేది ఇంగ్లిష్ మార్కులే. ఎంసెట్ వరకూ ఈ పరీక్ష గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు. తర్వాత పది రోజులు ఇంగ్లిష్, బయాలజీల్లోని తేడాలను అభ్యసించి, ఆ తర్వాత కనీసం పది పరీక్షలు రాయగలిగితే సీటు సాధించవచ్చు.

**MGIMS:**

మహారాష్ట్రలోని మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థలో సీట్లు 65. మహారాష్ట్ర వారికి 33 కేటాయించారు. మిగిలిన 32లో మన విద్యార్థులు పోటీ పడేది 20 సీట్లకు మాత్రమే.

సబ్జెక్టుకు తోడుగా పార్ట్-II లో గాంధీజీ ఆలోచనా విధానం గురించి దీర్ఘ, లఘు వ్యాఖ్యలు రాయాల్సివుంటుంది. గాంధీ ఆలోచనల గురించి కొద్దిగా రాయగలిగితే మిగిలిన విభాగాలు సులువుగానే ఉంటాయి.

**BHU:**

బెనారస్ హిందూ యూనివర్సిటీలో సీట్లు 84 జనరల్ 42. ఓబీజీ-23, ఎస్సీ-13, ఎస్టీ-6.

ప్రవేశపరీక్ష రెండు భాగాలుగా ఉంటుంది. మే 8న నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షలో ఎంపికైనవారు బీడీఎస్, బీఎఎంఎస్, బీఫార్మ్‌లలో ప్రవేశానికి అర్హత సాధిస్తారు. జూన్ 12న జరిగే మెయిన్‌సలో అర్హత సాధించినవారే ఎంబీబీఎస్ ప్రవేశానికి అర్హులు.

**CMC:**

వెల్లూరులోని క్రిష్టియన్ మెడికల్ కాలేజీ దక్షిణ భారతదేశంలో ఎక్కువ ప్రాచుర్యం పొందిన కళాశాల మొత్తం 60 సీట్లలో 10 ఓపెన్ కేటగిరిలో ఉండి, మిగిలినవి క్రైస్తవ మిషనరీ సంస్థలు స్పాన్సర్ చేసిన విద్యార్థులకు రిజర్వ్ చేసివుంటాయి. అయితే ఈ విద్యార్థులు బైబిల్‌పై వారికున్న పరిజ్ఞానంపై అదనపు పరీక్ష రాయాల్సివుంటుంది. ఓపెన్ కేటగిరిలోని 10 సీట్లలోనూ 1 సీటు ప్రభుత్వం నామినేట్ చేసిన విద్యార్థికీ, 2 సీట్లు ఎస్సీ/ఎస్టీ విద్యార్థికీ కేటాయించారు.

ఇంటర్లో బయాలజీ, ఫిజికల్ సైన్సెస్‌లలో విడిగా 60 శాతం మార్కులూ, కలిపి 70 శాతంపైనా మార్కులు సాధించిన విద్యార్థులే అర్హులు. మొత్తం మార్కులు ఒకటే అయినప్పటికీ పరీక్ష రాయటానికీ, అర్హత సాధించడానికీ కూడా బయాటజీకి అధిక ప్రాధాన్యం ఉంది.

**MANIPAL :**

మనదేశంలో బైపీసీ విద్యార్థులకు నిర్వహించే తొలి ఆన్‌లైన్ పరీక్ష ENAT. మన ఎంసెట్ తర్వాత మే 20 ప్రాంతంలో ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేదీని ఎంచుకోవటం మేలు. ఈ పరీక్షలో కాల ఒత్తిడి ఎక్కువ.

దీనిలో 400 సీట్లున్నాయి కాబట్టి 2,000 లోపు ర్యాంకు సాధించినవారు సీటు పొందవచ్చు. గత రెండేళ్ళలో 240 మార్కులకు 150, 160 మార్కులకు పైగా సాధించినవారందరూ సీట్లు సాధించారు. వేగం, కచ్చితత్వం రెంటినీ పరిగణనలోకి తీసుకోవాల్సిన పరీక్ష ఇది.

మన రాష్ట్రంలోనే ఎంబీబీఎస్ సీటు తెచ్చుకోవటం మీ లక్ష్యమా? దానికి ఇప్పటినుంచే తగిన వ్యూహంతో ముందుకుసాగండి. సబ్జెక్టును ఆకళింపు చేసుకోవటంతో పాటు గత ఎంసెట్ ప్రశ్నపత్రాల ధోరణిని గమనించండి. పునశ్చరణ, సాధనలను మెరిపించండి!

# మెడికల్ సీటుకు మెలకువలు

ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థుల్లో ఎక్కువమందికి ఏకైక లక్ష్యం ఎంసెట్ ద్వారా మెడికల్ సీటు సాధించటం! ఎంపీసీ వారి మాదిరిగా వీరు కూడా జాతీయస్థాయి పరీక్షలు రాస్తారు కానీ వాటికంటే మన ఎంసెట్‌కే అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఏఐఐఎంఎస్ వంటి జాతీయసంస్థలో ఉన్న సీట్ల సంఖ్య 40లోపే, ఆంధ్రప్రదేశ్‌కి వచ్చేసరికి ఒక సీటు లేదా అది కూడా లేకుండా పోతున్నది. అదే మన ఎంసెట్‌లో సుమారు 4200 సీట్లున్నాయి కాబట్టి దీనికి ప్రాముఖ్యం లభిస్తోంది.

**ఒకే మార్కు వచ్చినప్పుడు ప్రాధాన్యం బయాలజీకి ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలలో ఒక మార్కుకంటే బయాలజీలో ఒక మార్కుకు ఎంసెట్‌లో ఎక్కువ విలువ!**

బైపీసీ విద్యార్థుల్లో చాలామంది తమపై తమకు నమ్మకం లేక సీటు సాధించడంలో విఫలమవుతున్నారు 2009, 2010 సంవత్సరాల్లో ఎంసెట్ మెడికల్ ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తే అది దాదాపు ఒకేవిధంగా ఉంటుంది.

2010లో 160 మార్కులకు 156 మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఆ తరవాత చూస్తే పెద్దగా పోటీ కనిపించదు. 108 మార్కులపై వచ్చిన విద్యార్థులు సీటు సాధించగలిగారు. అంటే కేవలం 67.5 శాతం సాధించగలిగితే మెడికల్ కాలేజీలో సీటు సాధించినట్లే. అదే 2007, 2008లో అయితే 140 మార్కులపైన అంటే 87.5 శాతం వస్తే తప్ప మెడికల్ ప్రవేశం సాధ్యమవ్వలేదు. ఈ మార్కులు ఏ విద్యార్థి అయినా సులభంగానే సాధించవచ్చు కదా!

## ఈ మార్కులు చాలవు!

జీవశాస్త్రం (బయాలజీ- బోటనీ, జువాలజీ) లో 40 మార్కులకు 34, 35 వస్తే చాలా బాగా వస్తున్నాయని చాలామంది భావిస్తుంటారు. కానీ ఈ మార్కులు సీటు సాధించడానికి సరిపోవు. గత సంవత్సరం మొదటి వంద ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో జీవశాస్త్రంలో 75లోపు పొందిన విద్యార్థులు 20 మంది మాత్రమే. అంటే ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించాలంటే బయాలజీలో 80 మార్కులకు 78 మార్కులకు పైనే సాధించాలి!

ఒక విద్యార్థి బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో వరుసగా 75, 18, 34 మార్కులతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీటు సాధించే ర్యాంకు (సుమారు 550 ర్యాంకు) పొందగలిగాడు. వేరొక విద్యార్థి 75, 13, 33 మార్కులు తెచ్చుకుని సుమారు 1,000 ర్యాంకుతో అంటే ప్రైవేటు మెడికల్ కళాశాలలో కేటగిరీ- ఎ లో సీటు సాధించారు. వీరు సీటు సాధించడానికి ఏకైక కారణం బయాలజీలో సరైన పట్టు సాధించడమే!

ఒకే మార్కు వచ్చినప్పుడు ప్రాధాన్యం బయాలజీకి ఇస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీలలో ఒక మార్కుకంటే బయాలజీలో ఒక మార్కుకకు ఎక్కువ విలువ ఉంటుంది. కిందటేడాది ఫిజిక్స్‌లో 40కి 40 ఇద్దరు విద్యార్థులూ, కెమిస్ట్రీలో 40 మందికి పైగా 39 మార్కులపైన సాధించారు. పేపరు ఇంత సులభంగా ఉన్నప్పటికీ కటాఫ్ మార్పు తగ్గడానికి కారణం బైపీసీ విభాగంలో పోటీ చాలా తక్కువగా ఉండటం.

## పోటీ కొంత పెరగొచ్చు!

గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పోటీ కొంత పెరగవచ్చు. కానీ మార్కులు, ర్యాంకులలో మరీ ఎక్కువ తేడాలు ఉండకపోవచ్చు. గత ఏడాది ఎంసెట్ మెడికల్ విభాగంలో 126 మార్పులపైన అంటే 79 శాతం పైన సాధించిన విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాల్లోనూ... 118 మార్పులపైన అంటే 74 శాతం పైన సాధించినవారు ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో కేటగిరీ-ఎ లోనూ... 109 మార్కులపైన అంటే 68 శాతం పైన సాధించినవారు ప్రైవేటు కళాశాలల్లో కేటగిరీ- బిలో సీటు సాధించగలిగారు.

నిర్దిష్టమైన ప్రణాళికతో తయారయ్యే ఏ విద్యార్థికి కూడా బయాలజీలో 75 మార్కులు, ఫిజిక్స్‌లో 25, కెమిస్ట్రీలో 30 మార్కులు సాధించటం కష్టం కాదు. ఇవి తెచ్చుకుంటే ప్రభుత్వ వైద్య కళాశాల్లోనే చేరే అవకాశం కచ్చితంగా లభిస్తుంది.

## ఇప్పటినుంచే సాధన

బైపీసీ విద్యార్థులు పరీక్ష ప్రారంభించగానే వీలైనంత తక్కువ సమయంలో బయాలజీ, కెమిస్ట్రీ పూర్తిచేసి కనీసం ఒకటిన్నర గంట ఫిజిక్స్‌కి కేటాయించాలని చూస్తారు. ఈ ప్రక్రియలో ప్రశ్నలు ఆదుర్దాతో చదవటం వల్ల చాలా తప్పులు దొర్లుతాయి. అలా కాకుండా ఇప్పట్నుంచే ఒక నిర్దిష్ట ప్రణాళికలో పరీక్ష హాలులో కాలాన్ని విభజించి సాధన చేయాలి. బయాలజీని గంటలో రాయగలిగినప్పుడే ప్రశ్నలను సమాధానాలతో పాటు సరిగా చదివే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకూ ఈ పేపర్ నిడివిగా ఉంటుందనే అభిప్రాయంతో గంట కాలం వినియోగించాలి. కెమిస్ట్రీని 45 నిమిషాల్లో పూర్తిచేయవచ్చు గంట భౌతికశాస్త్రానికి కేటాయిస్తే మిగిలిన 15 నిమిషాల్లో సందిగ్ధంగా ఉన్న ప్రశ్నలను సరిచేసుకోవచ్చు.

# ఎలా సిద్ధమవ్వాలి?

## Biology:

ఐదారేళ్ల నుంచి ఎంసెట్ జీవశాస్త్రం (బయాలజీ)లో తెలుగు అకాడమీ పుస్తకంలోని వాక్యాలే వస్తున్నాయి కాబట్టి విద్యార్థులు వాటినే ఎంచుకొని చదువుతున్నారు. అయితే అవే పుస్తకాలను పదుల సార్లు చదవటం వల్ల వారిలో ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు కావల్సిన- తర్కించే స్వభావం పూర్తిగా పోతోంది. బయాలజీని తరగతిలో బోధించేటప్పుడు 70 నుంచి 75 శాతం వరకు విద్యార్థులు గ్రహించగలరు. అప్పుడోసారి అకాడమీ పుస్తకం చదివితే క్లాసులో విన్నది స్థిరీకరణ అవుతుంది. అదనంగా 10 నుంచి 15 శాతం సబ్జెక్టు మనసుకు పడుతుంది. తరవాత ఇంకొకసారి పుస్తకంలోని వాక్యాలు చదివితే ఇంకొక 2, 3 శాతం పెరుగుతుంది. ఆపై మళ్ళీ మళ్ళీ అదే పుస్తకాన్ని పునశ్చరణ (రివిజన్) చేయడానికి ప్రయత్నిస్తే అది కేవలం యాంత్రికం

అవుతుంది. ఇంకా అదనంగా గ్రహించేదేమీ ఉండదు. అంటే అది వృథా కాలయాపనే! వీరికి పరీక్షలో కూడా ప్రతి ప్రశ్న తెలిసినట్టే ఉంటుంది. 'బాగా రాశాం' అనే అనుకుంటారు. కానీ చాలా తప్పులు పోతుంటాయి.

**ఇలా అభ్యాసం....:** అలా కాకుండా బయాలజీలో నూరు శాతం మార్కులు సాధించాలంటే వేరే పద్దతి పాటించాలి. అకాడమీ పుస్తకాన్ని రెండుసార్లు చదివిన తరవాత దాన్నే పునశ్చరణ చేయకుండా ఆబ్జెక్టివ్ నమూనా ప్రశ్నపత్రాలను వీలైనన్ని సాధించగలిగితే బాగా పట్టు వస్తుంది. దీనికోసం తెలుగు అకాడమీ బిట్ బ్యాంకు అభ్యాసం చేసినా సరిపోతుంది. ప్రతి విద్యాసంస్థలోనూ అసైన్‌మెంట్ల రూపంలో ప్రశ్నపత్రాలు ఇస్తుంటారు. వాటిలో తర్ఫీదు పొందటలిగినా అధిక మార్కులు సాధించవచ్చు.

**డ్రిల్లింగ్ మొదలుపెట్టాలి...:** ఇప్పుడు సిలబస్ అయిపోయి పునశ్చరణ జరుగుతూ ఉంటుంది కాబట్టి అధ్యాపకుల చేత మళ్ళీ ప్రతి అభ్యాసమూ చెప్పించుకొనే పద్ధతికి స్వస్తి చెప్పాలి. డ్రిల్లింగ్ అంటే అధ్యాపకులు ప్రశ్నలు అడుగుతూ ఉంటే విద్యార్థులు వరుసగా జవాబులు చెబుతూ వెళితే ప్రశ్న స్వరూపం, దానికి అనుబంధ ప్రశ్నలు, జవాబులు సరైనవి ఎలా గుర్తించాలి అనేవి విద్యార్థికి స్పష్టంగా అర్థమవుతాయి. అలాగే సహ విద్యార్థులతో తర్కించడం ద్వారా కూడా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవచ్చు.

## Physics :

బైపీసీ విద్యార్థులు ఎక్కువ కష్టంగా భావించే సబ్జెక్టు ఇది. ఇది నిజంగా కష్టమైన అంశం అనే కంటే మొదటి నుంచి అదే భావనతో దాన్ని చూస్తున్నారనేది వాస్తవం. గత సంవత్సరాల ఎంసెట్ ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తే ఎప్పుడూ ఫిజిక్స్ కష్టంగా ఉండటంలేదు. 'మేం బయాలజీ విద్యార్థులం కాబట్టి లెక్కలు చేయడం మాకు రాదు' అని విద్యార్థుల్లో ఏర్పడే మానసిక స్థితి వల్ల వారు మార్కులు పోగొట్టుకొంటున్నారు. ప్రశ్నల క్లిష్టత వల్ల కానే కాదు.

ఫిజిక్స్‌ని సిద్ధాంతపరంగా నేర్చుకోవడం వల్ల ప్రయోజనం అధికం. కానీ షార్ట్‌కట్ పద్ధతులను ఒక లెక్కకు ఒక ఫార్ములా లెక్కన కంఠస్థం చేయడం ద్వారా ఎటువంటి ఉపయోగమూ ఉండదు. ఈ షార్ట్‌కట్ పద్ధతుల వల్ల తాత్కాలికంగా మార్కులు సాధించవచ్చు. కానీ తుది పరీక్ష సమీపించేప్పటికి ఏ ప్రశ్నకు ఏ ఫార్ములా ఉపయోగించాలో తెలియని సదిగ్ధావస్థలో పడిపోతున్నారు.

**స్పష్టత ఉందా?:** ఫిజిక్స్ బాగా రాయాలంటే తమకు ఏమివచ్చో, ఏమి రాదో స్పష్గత ఏర్పర్చుకోవాలి. ఏ అభ్యాసాన్నయినా ఇది వచ్చు, రాదు అనే భావన కంటే దానిలోని సూక్ష్మ అంశాలను ఏమి వచ్చో, ఏమి రావో స్పష్టత ఏర్పర్చుకోగలిగితే, ఆత్మస్థైర్యం ఏర్పడుతుంది. ఉదాహరణకు 'నాకు 'సదిశలు' చాప్టర్ రాదు' అనుకోకైడదు. దానిలో ఉన్న నిర్వచనాలు, సదిశా సంకలనం, సంకలన నియమాలు, వ్యవకలనం, బిందులబ్దము, వజ్ర లబ్దము (దిశ, పరిమాణం), సాపేక్ష వేగము, ఫలిత వేగము... ఇలా ఏయే అంశాలలో వేటిని బాగా చేయగల్గుతున్నారు. వేటిలో ఇబ్బంది ఉన్నది అనేది స్పష్టం చేసుకోవాలి, ఆ అంశాలపై శ్రద్ధ వహించాలి.

సాధారణ విద్యార్థి కూడా ఈ అంశాలను 80 శాతం కచ్చితంగా బాగా చేస్తారు. ఇక ఆ చేయలేని 20 శాతం పైనా దృష్టి సారించాలి. అదే రూపంలో కొన్ని అదనపు ప్రశ్నలను తీసుకొని ఒకటి రెండుసార్లు పునశ్చరణ చేయగలిగితే ఆ భాగం కూడా బాగా చేసే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మరీ ఇబ్బందిగా ఉంటే ఆ 20 శాతం వదిలివేసినా పెద్దగా నష్టపోయేదేమీ ఉండదు. ఈ విధంగా విడగొట్టుకొని చదవగలిగితే భౌతికశాస్త్రంలో మంచి మార్కులు సాధించవచ్చు.

## Chemistry:

భౌతిక రసాయన శాస్త్రాల్లో బైపీసీ విద్యార్థులు బాగా స్కోరు చేయగల సబ్జెక్టు ఇది. అయితే దీనిలో విద్యార్థులు కొద్దిగా శ్రద్ధచూపని విభాగం అకర్బన రసాయన శాస్త్రం. దీనిలో గ్రూపులలో ప్రశ్నలు అధికంగా వస్తున్నాయి. అవి సులభంగానే ఉంటున్నాయి. అయితే విద్యార్థులు కర్బన రసాయనశాస్త్రంపై చూపే శ్రద్ధ దీనిపై చూపటంలేదు. దాంతో కొంత నష్టపోతున్నారు. గ్రూపులను టేబుళ్ల రూపంలో తయారుచేసుకొని వాటి ధర్మాలను చదివితే గుర్తుంచుకోవటం సులువు. గత ఏడాది కర్బన రసాయన శాస్త్రంలో రెండు మూడు ప్రశ్నలు మెకానిజమ్ మీద ఇచ్చారు. గతంలో ప్రథమ సంవత్సర కర్బన రసాయన శాస్త్రానికి ప్రాధాన్యం లేదని కేవలం ద్వితీయ సంవత్సర సిలబస్ మీదే దృష్టి పెట్టేవారు. కానీ మారిన సిలబస్‌లో ప్రథమ సంవత్సర కర్బన రసాయన శాస్త్రానికి ప్రాధాన్యం లేదని కేవలం ద్వితీయ సంవత్సర సిలబస్ మీదే దృష్టి పెట్టేవారు. కానీ మారిన సిలబస్‌లో ప్రథమ సంవత్సరం సిటబస్‌పైనా దృష్టి పెట్టాలి. బైపీసీ విద్యార్థులు భైతిక రసాయన శాస్త్రంలోని లెక్కలపై ఆసలు శ్రద్ధ పెట్టడం లేదు. అవి చాలావరకు ప్రాథమిక అంశాలపైనే ఉంటాయి కాబట్టి ఆ లెక్కలు చేయటం అలవాటు చేసుకోవాలి కెమిస్ట్రీలో 40 మార్కులకు 35 మార్పులపైన సాధించగలిగితే సీటు సాధించినట్టే.